క్లుప్తంగా

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యనారాయణ

మాకవరపాలెం: బూరుగుపాలెంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సోకే వ్యాధుల నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. దీనిలో భాగంగా ఈ నెలాఖరు వరకు ఈ కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహిస్తారన్నారు. అనంతరం పశువైద్య సిబ్బంది పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి భీమిరెడ్డి గోవిందరావు, పార్టీ నాయకులు లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలతో ఘనంగా శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు, ధార్మిక సంఘాల సభ్యులు

రావికమతం: అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం కొత్తకోటలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శివకేశవ ఆలయం నుంచి ప్రధాన వీధుల్లో శోభాయాత్ర నిర్వహించి అక్షింతల ప్రాముఖ్యతను తెలియజేశారు. వెండి, రాగి కలశాలతో అక్షింతలను ఊరేగించారు. ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం 500 మంది సభ్యులు, భజన మండలి ప్రతినిధులు గ్రూపులుగా విడిపోయి ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

నాతవరం: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను ప్రత్యేక బృందాలు పరిశీలిస్తుందని తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. మండలంలో 65 పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక బృందాలు శుక్రవారం పరిశీలించాయి. విద్యుత్, తాగునీరు, దివ్యాంగులు ఓటు వేసేందుకు ప్రత్యేకంగా నిర్మించిన గ్రిల్స్ వంటి సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించాయి. ఈ బృందాలలో పంచాయతీ రాజ్, రెవెన్యూ, పోలీసు, తదితర శాఖల అధికారులు ఉన్నారు. సదుపాయాలు లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి కలెక్టరుకు నివేదిస్తామని తహసీల్దారు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రాజేష్, ఏఎస్ఐ శేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీను, వీఆర్వో అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి



బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

బుచ్చెయ్యపేట: అంధుల పాలిట ఆశాకిరణంగా బ్రెయిలీ నిలుస్తారని దిబ్బిడి హెచ్‌ఎం సత్యారావు తెలిపారు. అంధులకు అక్షర జ్ఞానం ప్రసాదించిన బ్రెయిలీ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పాఠశాలలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 17 సంవత్సరాలకే ప్రొఫెసర్ వృత్తిని చేపట్టి అంధుల కోసం బ్రెయిలీ లిపిని పరిచయం చేశారన్నారు. అనంతరం పలు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు వెంకట్, పద్మావతి, ప్రమీల, గౌరిబాయ్, జగ్గాప్పారావు, పోలిరాజు పాల్గొన్నారు.

మంచినీటి బోరు ప్రారంభం

బుచ్చెయ్యపేట: చింతపాకలో కొత్తగా నిర్మించిన మంచినీటి బోరును సీఎల్‌సీ చర్చి అధినేత ఎస్‌కే మహంతి శుక్రవారం ప్రారంభించారు. ఇక్కడ ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇటీవల దీన్ని నిర్మించారు. వడ్డాది, దిబ్బిడి మెయిన్ స్కూళ్లలో విద్యార్థులకు కంచాలు పంపిణీ చేశారు.

సురక్ష శిబిరాలతో వైద్య సేవలు చేరువ



మాకవరపాలెం: రాచపల్లిలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



రాచపల్లిలో రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు



చీడికాడ: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



చీడికాడ: శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం



రోలుగుంట: రోగికి ఆరోగ్య చికత్స కిట్ అందిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి

మాకవరపాలెం: ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీపీ రుత్తల సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం రాచపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 శిబిరాన్ని జెడ్పీటీసీ పెట్ల సత్యవేణితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ శిబిరానికి రాచపల్లి, రామన్నపాలెం పంచాయతీల పరిధి గ్రామాల నుంచి 328 మంది రోగులు హాజరయ్యారు. వీరికి స్థానిక వైద్యాధికారి సీతారామలక్ష్మితోపాటు ఎముకలు, జనరల్ సర్జన్ స్పెషలిస్టు వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. మరో ఆరుగురు రోగులకు మెరుగైన చికిత్సలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెట్ల భద్రాచలం, ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఎంఈవో మూర్తి, పంచాయతీ కార్యదర్శులు జ్యోతీరాణి, ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే స్పెషలిస్టు వైద్యులతో మెరుగైన వైద్యం లభించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి అన్నారు. దాలివలసలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ శిబిరంలో వైద్య సేవలతోపాటు అందుబాటులో మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరంలో 142 మందిని వైద్యాధికారులు సుబ్రహ్మణ్యం, నందకిశోర్, కల్యాణి, రాజీవ్‌లోచన్ పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ భూమిరెడ్డి దేముళ్లు, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రామునాయుడు, మాజీ ఎంపీటీసీ భూమిరెడ్డి అప్పారావు పాల్గొన్నారు.

పేదలందరికీ వైద్య సేవలు

గొలుగొండ: పేదలందరికీ వైద్య సేవలందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జెలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ అన్నారు. పుత్తడిగైరంపేటలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష -2 శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలోని ఎనిమిది గ్రామాలకు చెందిన 272 మంది రోగులు హాజరయ్యారు. వీరికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్యాం, సర్పంచ్ పత్తి రమణ, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా ఖరీదైన వైద్యం: డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి

రోలుగుంట: రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఖరీదైన వైద్యం ఉచితంగా అందిస్తున్నట్టు డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.వీరజ్యోతి, ఈవోపీఆర్డీ నూకరాజు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కార్యక్రమాన్ని శుక్రవారం కొండపాలెం సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ శిబిరంలో 196 మంది రోగులకు వైద్యులు శ్రావణి, శ్యామ్ కృష్ణ, అనిషా పరీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ తొలి విడత ఆరోగ్య సురక్షలో చికిత్సలు పొందిన వారి ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుని కోర్సు పూర్తయేంత వరకు మందులు వాడించి నయం చేస్తామన్నారు.

చీడికాడ: జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కురచా జయమ్మ తెలిపారు. శుక్రవారం శిరిజాంలో సురక్ష శిబిరం కార్యక్రమాన్ని జెడ్పీటీసీ లాలం శారదా జానకీరాంతో కలిసి ప్రారంభించారు. ఈ శిబిరంలో చీడికాడ వైద్య సిబ్బందితోపాటు ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు 312 మంది రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిరిజాం, వి.బి.పేట పంచాయతీల రోగులతోపాటు ఎంపీడీవో జయప్రకాష్, సర్పంచ్‌లు కన్నూరి చెల్లంనాయుడు, వంటాకు నర్సింహమూర్తి పాల్గొన్నారు.



కె.కోటపాడు: దాలివలసలో పరీక్షిస్తున్న ఆర్థోపెడిక్ డాక్టరు నందకిశోర్



కె.కోటపాడు: కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



గొలుగొండ: రోగులకు వైద్య పరీక్షిస్తున్న వైద్యుడు

ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల సొమ్ము పెంపు

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల సొమ్ము పెంచడంతోపాటు పార్టీలకతీతంగా అర్హులందరికీ వాటిని అందజేస్తున్నామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్ము రూ.3 వేలకు పెంచారన్నారు. తమ మేనిఫెస్టోపై అవగాహన లేకుండా టీడీపీ నాయకులు విమర్శలు చేయటంపై ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నర్సీపట్నం మండలంలో తొమ్మిది పంచాయతీల్లో అర్హులైన 21 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశామన్నారు. మండలంలో మొత్తం 5,367 మంది పింఛన్‌దారులకు రూ.1.56 కోటి లబ్ధి చేకూరుతుందన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, ఎంపీడీవో జయమాధవి, వైస్ ఎంపీపీలు తాతబాబు, ఇన్నం రత్నం, పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ శానాపతి వెంకటరత్నం, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు గొంప కన్నయ్యనాయుడు, నాయకులు పాల్గొన్నారు.

మాట తప్పని నేత జగనన్న

బుచ్చెయ్యపేట: ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చి రూ.3 వేల పింఛన్ అందించిన సీఎం జగనన్నకు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వైఎస్సార్‌సీపీ యువజన సంఘం చోడవరం నియోజవర్గ అధ్యక్షుడు కరణం సూర్య తెలిపారు. శుక్రవారం మల్లాంలో కొత్త పింఛన్లతోపాటు పింఛన్ పెంపు నగదును ఆయన పార్టీ నాయకులతో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల సిఫార్సులు, గ్రామంలో ఎవరైనా పింఛన్‌దారుడు చనిపోతేనే మరొకరికి పింఛన్ అందించేవారన్నారు. నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హతే కొలమానంగా పార్టీలకతీతంగా వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికొచ్చి అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరలా ఎమ్మెల్యేగా కరణం ధర్మశ్రీని, సీఎంగా జగనన్నను గెలిపించాలని ప్రజల్ని కోరారు. బొట్టా వరలక్ష్మి, ప్రణవేశ్వరి, ఈగల అప్పారావు, ముచ్చల దేముడులకు కొత్త పింఛన్లు అందించారు. పార్టీ మండలాధ్యక్షుడు జోగా కొండబాబు, మండల స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు నమ్మి అప్పలరాజు, సర్పంచ్ బర్ల శివ, నాయకులు అమ్మునాయుడు, సతీష్, చందు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



పింఛన్లు అందిస్తున్న సర్పంచ్ కనక మల్లీశ్వరి, మాజీ సర్పంచ్ శ్రీను



మల్లాంలో పింఛన్ నగదు అందిస్తున్న సూర్య

నేటి నుంచి పింఛన్ల నగదు పంపిణీ

మాకవరపాలెం: మండలంలో పెంచిన పింఛన్ల నగదును శనివారం నుంచి పంపిణీ చేస్తున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ నెల నుంచి ప్రభుత్వం రూ.2,750 నుంచి రూ.3 వేలకు పింఛను నగదును పెంపు చేసిన సంగతి తెలిసిందే. శనివారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ లబ్ధిదారులకు నగదును అందజేస్తారన్నారు.

కె.కోటపాడు: సీఎం జగన్ అర్హులందరికీ సామాజిక పింఛన్లు పారదర్శకంగా అందిస్తున్నట్లు సర్పంచ్ బండారు కనకమల్లీశ్వరి తెలిపారు. గొండుపాలెం సచివాలయంలో 11 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. వీరికి రూ.3 వేల చొప్పున శుక్రవారం ఆమె పంపిణీ చేశారు. ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కులం, మతం, పార్టీ తారతమ్యం లేకుండా సీఎం జగన్ మేలు చేస్తున్నారన్నారు. మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, పంచాయతీ కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 258 మందికి లబ్ధి

విప్ కరణం ధర్మశ్రీ

రావికమతం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారంటే, చేసి తీరుతారని మరో సారి రుజువైందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు పొందని వారెవ్వరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే అందజేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గంలో 258 మంది లబ్ధి పొందారన్నారు. గతంలో వీరందరూ అర్హులై ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలు వల్ల లబ్ధి పొందలేకపోయారన్నారు. ఆ లోపాలన్నీ సరిచేసిన పిమ్మట నియోజకవర్గంలో 258 మంది లబ్ధిదారులకు అమ్మఒడి, రైతు భరోసా, వృద్ధాప్య పింఛన్ వంటి వివిధ పథకాలు వర్తింప చేశామన్నారు. వారికి అదనంగా రూ.31,71,287 మంజూరైనట్టు తెలిపారు. మడమ తిప్పని నేతగా ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి ఏక కాలంలో అమలు చేస్తున్న ఘనత జగన్‌మోహనరెడ్డికే దక్కిందన్నారు. ఇటువంటి సుపరిపాలన మళ్లీ మళ్లీ రావాలని ఆయననే ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు శీలం శంకర్రావు, కొత్తకోట సర్పంచ్ కోన లోవరాజు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్ ధర్మశ్రీ

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం




సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి జై జగన్ నినాదాలు చేస్తున్న పింఛన్‌దారులు

దేవరాపల్లి: ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 3 వేల పింఛన్ ఇవ్వడం పట్ల కొత్తపెంటలో పింఛన్‌దారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. సర్పంచ్ రొంగలి వెంకటరావు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రామాలయం వద్ద సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. రూ.250 పెంచి రూ.3 వేల పింఛన్ సొమ్ము కొత్తవారికి సైతం వలంటీర్ల ద్వారా ఇంటికి వద్దకే అందిస్తున్న సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జై జగన్, జైజై జగన్ అంటూ నినాదాలు చేశారు. తమకు అండగా నిలుస్తున్న జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వారంతా ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, వలంటీర్లు పాల్గొన్నారు.

దేవానంద స్వామిజీ ఆరాధన మహోత్సవం రేపు

- కొత్తపెంట స్వామీజీ ఆశ్రమంలో ఏర్పాట్లు
- దేశ నలుమూలల నుంచి హాజరుకానున్న స్వామిజీ శిష్యులు, భక్తులు

దేవరాపల్లి: సద్గురు దేవానంద సరస్వతీ స్వామిజీ మహరాజ్ 24వ ఆరాధన మహోత్సవాలను కొత్తపెంట స్వామిజీ ఆశ్రమంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ రొంగలి వెంకటరావు తెలిపారు. దేవానంద స్వామీ ఆధ్యాత్మిక జీవన సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా స్వామిజీ ఆశ్రమాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నామన్నారు. ఈ మహోత్సవాలకు దేశ నలుమూలల నుంచి స్వామిజీ భక్తులు, శిష్యులు, సాధు సత్పురుష్‌లు అధిక సంఖ్యలో తరలివస్తారన్నారు. ఆరాధన మహోత్సవాలకు పలు ఆశ్రమాల పీఠాధిపతులు హాజరై ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారన్నారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి స్వామిజీకి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, భగవద్గీత పారాయణం, మహాత్ముల ప్రవచనాలు, భారీ అన్నసమారాధన తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరై స్వామిజీ విగ్రహాన్ని దర్శించుకుని పూజలు చేస్తారన్నారు. ఆశ్రమానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఎస్ఐ డి. నాగేంద్ర గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



కొత్తపెంటలో సద్గురు దేవానంద సరస్వతీ స్వామీజీ విగ్రహం

గోవాడ వంతెనపై చెరకు బండి బోల్తా

ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

చోడవరం: గోవాడ వంతెనపై చెరకు బండి బోల్తాపడటంతో శుక్రవారం ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. గజపతినగరం నుంచి గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరకు లోడుతో తొట్టి ఎడ్లబండి వస్తోంది. గోవాడ వంతెన వద్దకు వచ్చే సరికి అక్కడ రక్షణ గ్రిల్స్‌కు చెరకు లోడు తగులుకొని తొట్టి బోల్తా పడింది. దీనితో రెండు టన్నుల చెరకు వంతెనపై అడ్డంగా పడిపోయింది. దాంతో బీఎన్ రోడ్డులో విశాఖపట్నం, అనకాపల్లి, చోడవరం, మాడుగుల, పాడేరు ప్రాంతాల నుంచి వచ్చి పోయే వాహనాలు నిలిచిపోయాయి. గంటన్నర పాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో చోడరం పోలీసులు, గోవాడ ఫ్యాక్టరీ సెక్యూరిటీ సిబ్బంది హుటాహుటిన చేరుకున్నారు. రోడ్డుకు అడ్డంగా పడిన చెరకు కట్టలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

జెండా దిమ్మ ధ్వంసంపై ఫిర్యాదు



సీఐ గణేష్‌కు ఫిర్యాదు చేస్తున్న పార్టీ నాయకులు

నర్సీపట్నం: పట్టణంలోని 27వ వార్డు శివపురంలో వైఎస్సార్‌సీపీ జెండా దిమ్మను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో వార్డు ఇన్‌చార్జి కొణతాల వరలక్ష్మి టౌన్ సీఐ ఎన్.గణేష్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గడపగడపకు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఫ్లెక్సీని టీడీపీ నాయకులు పి. గోవిందరావు, మహేష్ చించేశారని, జెండా దిమ్మను ధ్వంసం చేశారన్నారు. పార్టీ టౌన్ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, పార్టీ నాయకులు దాడి బుజ్జి, ఆరుగుల్ల రాజుబాబు, లోకవరపు శారద, గంటా లలిత పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంతత

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- ఎం. కోడూరు మోదకొండమ్మ ఆలయ గాలిగోపురం ప్రారంభం

మాడుగుల రూరల్: ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఎం. కోడూరులో మోదకొండమ్మ ఆలయ గాలిగోపురం కలశ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు మంత్రిని ఘనంగా సన్మానించారు. ముందుగా సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, ప్రభావతి దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాధి కార్యక్రమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఎంపీపీ రామధర్మజ, వైస్ ఎంపీపీలు రాజారామ్, శ్రీనివాసరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేశ్, యువజన విభాగం మండలాధ్యక్షుడు కలిమి గోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు, ఏఎంసీ డైరెక్టరు సయ్యపురెడ్డి నారాయణరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం బూడిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ

మాడుగులలో అభివృద్ధి పనులు ప్రారంభం



పోతనపూడి ఆర్బీకేను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బూడి



మాడుగుల పీఆర్ అతిథి గృహంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం, ఎంపీ

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

కోటవురట్ల: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, వైస్ ఎంపీపీ ఆర్ఎస్ సీతారామరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ పండగ వాతారణంలో ఆటల పోటీలు సంతోషాన్ని నింపుతాయన్నారు. విజేతలకు సంక్రాంత్రి రోజున బహుమతి ప్రధానం చేస్తామన్నారు.

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉందాం

- మాజీ మంత్రి బాలరాజు

నర్సీపట్నం: వైఎస్సార్‌సీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉందామని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అనుచరులకు సూచించారు. బాలరాజు నర్సీపట్నంలో ఉన్నారన్న విషయం తెలుసుకుని కొయ్యూరు, చింతపల్లి మండలాల పరిధిలోని ఆయన అనుచరులు కలిశారు. ఇటీవల పార్టీ అధిష్టానం ప్రకటించిన ఇన్‌చార్జీల్లో చోటు కల్పిస్తారని ఆశించామని అనుచరులు బాలరాజు వద్ద ప్రస్తావించారు. ఎవరూ అధైర్య పడవద్దని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉందామని బాలరాజు అనుచరులకు స్పష్టం చేశారు.



అనుచరులను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలరాజు

ప్రత్యేక శ్రద్ధతోనే పిల్లల అభివృద్ధి

అనకాపల్లి : తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించినట్లయితే వారు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని గ్రామీణ వయోవృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు కాండ్రేగుల అప్పారావు అన్నారు. గవరపాలెం వి.వి.రమణ రైతుభారతి ఫంక్షన్ హాల్లో శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన వృద్ధుల చట్టాలను అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వేల్లో వృద్ధులకు రాయితీ కల్పించాలన్నారు. జిల్లాల్లో వృద్ధుల సమావేశాలకు ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలని కోరారు.